మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
బుధవారం | 15 | మార్చి | 2023 | పేజీలు : 9



# అభివృద్ధికి చిరునామాగా అశ్వారావుపేట

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- రవాణా శాఖ ఉప కార్యాలయం ప్రారంభం






**అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (మనం న్యూస్) :** అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని జమ్మిగూడెం ప్రభుత్వ పాఠశాలలో కంటివెలుగు శిభిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేట మండలకేంద్రంలో రవాణాశాఖ ఉప కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్న, డ్రైవింగ్ లైసెన్సు పొందాలన్న దాదాపు 100 కిమీ దూరంలో ఉన్న కొత్తగూడెం కార్యాలయానికి వెళ్లాల్సి వస్తున్నదని, ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో రవాణా కార్యాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంగళ, శుక్రవారం రెండు రోజులు ఈ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయని విడతలు వారిగా పూర్తిస్థాయిలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యాలయం ఏర్పాటు వల్ల ప్రజలు సుదూర ప్రాంతం వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తయారు చేస్తామని చెప్పారు. అశ్వారావుపేటను మున్సిపాల్టీగా ప్రకటించేందుకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో మున్సిపాల్టీగా రూపాంతరం చెందనున్నట్లు చెప్పారు. అశ్వారావుపేట మున్సిపాల్టీగా ప్రకటించిన తదుపరి అన్ని సొగబులు అద్ది అందమైన నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటుకు ప్రభుత్వం 23 కోట్ల 50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తేగానే గంటలో జిఓ విడుదల చేయడంతో పాటు నిధులను సైతం మంజూరు చేశారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గిరిజన ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు సుదూర ప్రాంతం వెళ్లాల్సి వస్తున్నదని, అశ్వారావుపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సియం దృష్టికి తీసుకెళ్లారని, విచారణ ప్రక్రియ జరుగుతున్నదని త్వరలోనే డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాలను అభివృద్ధిలో అద్భుతంగా తయారు చేస్తామని చెప్పారు. త్రాగునీటి సమస్యను తీర్చేందుకు మిషన్ బగీరథ చేపట్టామని చెప్పారు. విద్యుత్ కొరతను సైతం అధిగమించామని చెప్పారు. రైతుబంధు ద్వారా రైతులకు సేద్యానికి నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. వృధాగా పోతున్న గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని మన జిల్లాతో పాటు ఖమ్మం, మహబూబాబాద్ కు సమృద్ధిగా సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని చెప్పారు. పామాయిల్ దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్పామ్ సాగును ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో ఆయిల్పామ్ చేయాలని లక్ష్యంగా కాగా అశ్వారావుపేట నియోజకవర్గం ఉద్యాన పంటలకు హబ్ గా మారినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో జీడిమామిడి, కొబ్బరితో పాటు పెద్ద ఎత్తున ఆయిల్పామ్ పంటలను సాగు చేస్తూ వ్యవసాయానికి చిరునామాగా మారినట్లు చెప్పారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి 10 లక్షలు ఎస్ ఎఫ్ నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతంతో తన కుటుంబానికి ఎంతో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. తన తండ్రి పువ్వాడ నాగేశ్వరావు ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితులని చెప్పారు. అశ్వారావుపేట ప్రజలు ఎంతో ఆత్మీయులని, తన కుటుంబానికి అనుబంధం ఉందని చెప్పారు. అంతకు ముందు ముష్టిబండ పెద్దచెరువు కట్టపై ఉన్న అభయాంజనేయస్వామిని మంత్రి దర్శించుకుని 2లో..

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

## ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు... పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్



**ఖమ్మం, మార్చి 14(మనం బ్యూరో) :** నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో మొత్తం 63 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులు17,890 మంది, ద్వితీయ సంవత్సరం 17,967 మంది విద్యార్థులు మొత్తంగా 35,857 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 8.00 నుంచి 8.45 గంటల వరకు పరీక్షకు అనుమతిస్తారు. కచ్చితంగా ప్రశ్నపత్రాన్ని 9 గంటలకు ఇస్తారు. ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించేది లేదని ఇంటర్‌బోర్డు స్పష్టంచేసింది. 2021, 2022లలో 70 శాతం సిలబస్‌తో పరీక్షలు జరగగా... రెండేళ్ల తర్వాత 100 శాతం సిలబస్‌తోపాటు గతంలో మాదిరిగా ఈసారి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ముగిసే వరకు పరీక్షా కేంద్రాలకు నిరంతరాయంగా విద్యుత్ చేయాలని, పరీక్షల సమయంలో సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గదిలో సిసి కెమెరా ల నిఘాలో ఉన్నట్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో అనుమతించకూడదని ఆయన తెలిపారు. త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. కేంద్రం దగ్గర్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆయన అన్నారు. కేంద్రం లోపల, పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వేలల్లో దరఖాస్తులకు పదుల్లో ఎంపికలా

రుణాల యూనిట్ల సంఖ్య పెంచి మైనార్టీ నిరుద్యోగులకు న్యాయం చేయాలి

లబ్ధిదారుల ఎంపిక కేంద్రం వద్ద సిపిఐ ధర్నా : 6లో

## పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా బిఆర్ఎస్ పథకాలు

బిఆర్ఎస్ ప్రభుత్వం : ఎంఎల్ఏ సండ్ర.. 8లో

## రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ డకౌట్ ఖాయం

మాజీ ఎంపీ పొంగులేటి అనుచరులు

6 లో

## హాత్ సే హాత్ యాత్రలో భాగస్వామ్యులు కావాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

6 లో

# సంపాదించే సొమ్ములో కొంత సామాజిక సేవకు ఖర్చు చేయాలి : కాపా మురళీకృష్ణ

**వైరా, మార్చి 14 (మనం న్యూస్) :** ప్రతి ఒక్కరూ తాము సంపాదించే సొమ్ములో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు. కేటాయించాలని లయన్స్ క్లబ్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు..వాసవీ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభాధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అధ్యక్షతన నూతనంగా వి.డి జి 2 గా ఎన్నికైన నంబూరి మధు అభినందనసభలో ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఎవరైనా దాతలు వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు సాయం చేయాలనుకుంటే సహృదయంతోముందుకు రావాలని ఆయన కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహను అలవర్చుకొని.. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ..సామాజిక సేవతోనే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని చెప్పారు.. . వైరా రూరల్ క్లబ్బు నుండి నంబూరి మధు గవర్నర్ 2 గా ఎన్నిక కావడం పట్ల అయనకు అభినందనలు తెలియ చెసారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు బందు మిత్రులు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించిఅభినందనలు తెలియజేశారు.సన్మాన కార్యక్రమ అనంతరం వి డి జి2 నంబూరి మధు మాట్లాడుతూ నా యొక్క ఘనవిజయానికి సహకరించిన కాపా మురళీకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు హోమ్ క్లబ్ నుండి గవర్నర్ 2 గా కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని ..ఇదే స్ఫూర్తితో జిల్లాలో సేవా కార్యక్రమాల్లో ముందు వుంచుతానని ఆయన తెలిపారు. సన్మాన కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ చింతనిప్పు వెంకటేశ్వరావు సెక్రటరీ రాయపూడి వెంకటేష్ కోశాధికారి మిట్టపల్లి నాగేశ్వరావు జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు మైక్రో క్యాబినెట్ సభ్యులు



డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి రీజన్ చైర్మెన్ పెనుగొండ ఉపేందర్ రావ్ అగ్రికల్చర్ ఆఫీసర్ బాలాజీ రామాలయం చైర్మెన్ మిట్టపల్లి సత్యం బాబు రాయల నారాయణరావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు ఫేక్ పాషా కొత్తా వెంకటేశ్వరరావు నంబూరి శ్రీనివాసరావు నంబూరి రామారావు నంబూరి నరసింహారావు పులికృష్ణార్జునరావు మాదినేని ప్రసాద్ రంగ సత్యనారాయణ డాక్టర్ కోటయ్య డాక్టర్ భాస్కరరావు డాక్టర్ శ్రీనివాస రెడ్డి చింతల పుడి వెంకటేశ్వరరావు మిట్టపల్లి రమణ మిట్టపల్లి శివ కట్టా కృష్ణార్జున రావు మిట్టపల్లి నాగి దొడ్డా సుధాకర్ వూరుకొండ వెంకటేశ్వరరావు సంఘి సెట్టి వెంకటేశ్వర్లు ఏపూరి రాజారావు కాటెపల్లి రామక్రిష్ణ టీచర్ రామక్రిష్ణ బం0డారు పల్లి రవి తాళ్ళ పల్లి కృష్ణ మనే పల్లి ప్రదీప్ రంగా రమేష్ నాళ నాగేశ్వరరావు అన్నదాత వెంకటేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి నూకల అన్నపూర్ణ రాయపుడి రజని నాళ ,నాగ మల్లేశ్వరి కన్నెదారు హనుమాయమ్మ చింతోజు సీత గజ్జల మణి నూకల వాణిశ్రీ రాయల విజయలక్ష్మి వనమా మణికుమారి తదితరులు ఘనంగా సన్మానించారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం
## ఎం ఎల్ ఏ బానోత్ హరిప్రియ నాయక్

**ఇల్లందు, మార్చి 14 (మనం న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుండి ఇంటర్ మీడియట్ విద్యార్థినీ విద్యార్థుల పరీక్షలకు ఇల్లందు నియోజక వర్గం నుండి పరీక్షల హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు... నియోజకవర్గస్థాయిలోని ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరై మేధస్సుతో పరీక్షలను రాసి తల్లిదండ్రులకు ఇల్లందు నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావడంతో పాటు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు



వేసుకోవాలని ఇంటర్మీడియట్ నుంచే జీవిత ఆశయాలను సాధించడానికి పునాది వేసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులను ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ సూచించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా అన్ని రకాల చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ సందర్భంగా తెలియజేశారు..

# ఇల్లందు కాంగ్రెస్‌లో భగ్గు మన్న వర్గ విభేదాలు

**ఇల్లందు, మార్చి 14 (మనం న్యూస్) :** ఇల్లందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్. కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ రవి మధ్య వాగ్వివాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం. డాక్టర్ రవి నేను పిసిసి ఫ్లోర్ మెంబర్ని నాకు ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఇది కాంగ్రెస్ కార్యాలయం ఎవరైనా వచ్చి ప్రెస్ మీట్ పెట్టుకుంటారు. అడగడానికి మీరెవరు అనే కోణంలో మాట్లాడడంతో ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా మీరు నాకు ఇంటిమేషన్ చేయాలి కదా అనే డేనియల్ అడుగగా మీరు కార్యక్రమాలు నిర్వహించినప్పుడు నాకు చెప్పారా నేను మీకు ఎందుకు చెప్పాలి. అనే వాదంతో మాట పెరిగి ఇరువర్గాల కాంగ్రెస్ పార్టీ నేతలు తోపులాటకు దారితీసాయి. ఒకరినొకరు నెట్టుకోవడం, మెడలు బట్టి పిసికేయటం, కూడా జరిగిందని ప్రత్యక్ష సాక్షులు వివరించారు. వీటితోపాటు అసభ్య పదజాలాలను ఉపయోగిస్తూ ఒకరినొకరు దూషించుకోవడం ఇది పార్టీ కార్యాలయం అనే విషయాన్ని మరిచిపోయి గొడవకు దిగటం శోచనీయమని ఇతర పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఇంతవరకు ఇల్లందు చరిత్రలో పార్టీ కార్యాలయంలో ఇటువంటి గొడవ జరగలేదని ఇదే



మొదటిసారి గతంలో ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా కూర్చొని మాట్లాడుకుని సమస్యకు పరిష్కారం చూసుకునే వారిమని సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రోటోకాల్ పాటిస్తూ ఒకరిలో ఒకరు సమన్వయం చేసుకుంటూ పార్టీని పార్టీ భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి ఈ గొడవలు ఏంటని నిర్ధాంత పోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో ఎటువంటి వర్గ వేదాలకు తావు లేకుండా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేయాలని మనస్పర్థలు ఏమైనా ఉంటే అవి బయటనే ఉండాలి కానీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాని పార్టీ సంబంధించిన వ్యవహారాలలో తావివ్వరాదని సీనియర్ నాయకులు సూచించారు.

# రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఖమ్మం, మార్చి 14 (మనం న్యూస్)) :** రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం....ఖమ్మం జిల్లా కొత్తపేట కాలనీ అర్బన్ ధంసలాపురంకు చెందిన మహమ్మద్ నజీర్ (37) (తండ్రి) హైమద్ మద్యానికి బానిసగా మారాడు. సోమవారం రాత్రి తన భార్యతో గొడవపడ్డాడు. దీంతో ఆమె తన పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్థాపం చెందిన నజీర్ గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ట్రైన్ నెంబర్ 12621 తమిళనాడు ఎక్స్‌ప్రెస్ అప్ లైన్ డ్రైవర్ సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ భాస్కర్ కేసు రిజిస్టర్ చేయగా హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... పిన్నిసెట్టి విజయ్‌కుమార్ (32) (తండ్రి) అప్పారావు విశాఖపట్నం జిల్లా అలమండ గ్రామానికి చెందిన వ్యక్తి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ జీవనం గడుపుతున్నాడు. తన మేనకోడలు ఓణీల ఫంక్షన్‌కు వచ్చిన విజయ్‌కుమార్ వ్యక్తిగత కారణాలతో కేఎం నెంబర్ 585/24-26 ఖమ్మం-పందిల్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య అప్ లైన్‌పై వెళ్తున్న గుర్తు తెలియని రైలుబండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి కేసును ఖమ్మం ఎస్ఐ పి. భాస్కరరావు కేసు సీఆర్ నెంబర్ 38/2023 యూ/ఎస్ సీఆర్‌పీసీ కింద రిజిస్టర్ చేయగా, హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

# రైలులో గుండెపోటుతో ప్రయాణికురాలు మృతి

**ఖమ్మం, మార్చి 14 (మనం న్యూస్):** రైలులో గుండెపోటుతో ప్రయాణికురాలు మృతి చెందింది. వివరాల ప్రకారం... ఐఆర్ నెంబర్ 12512 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ గోరఖ్‌పూర్ నుంచి విజయవాడ వెళ్ళే రైలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా తెనాలికి చెందిన కానుగుల సావిత్రి (62) (భర్త) వెంకటప్పయ్య. నేపాల్‌లోని వైష్ణో దేవాలయం దర్శనానికి వెళ్ళి తిరుగు వస్తున్న క్రమంలో ప్రయాణంలో గుండెపోటుతో మరణించింది. ఇట్టి కేసును ఖమ్మం ఎస్ఐ పి. భాస్కరరావు సీఆర్ నెంబర్ 37/2023 యూ/ఎస్. 147 సీఆర్.పీసీ కింద రిజిస్టర్ చేయగా, హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రి మార్చురికి తరలించారు.

# అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి

**దమ్మపేట, మార్చి 14 (మనం న్యూస్) :** ముష్టిబండ గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై ఉన్న 22 అడుగుల అభయాంజనేయ స్వామి వారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకున్నారు. వీరికి ముష్టిబండ గ్రామస్తులు కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి అజయ్ కుమార్ ని ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి అజయ్ కుమార్ కు మరియు మెచ్చ నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . అనంతరం ప్రెస్ క్లబ్ దమ్మపేట సభ్యులు మంత్రిని ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో ఉన్న పాత్రికేయులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు.

# అభివృద్ధికి చిరునామాగా

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడు ఆర్టీఓ కార్యాలయం సత్తుపల్లిలో ఉండేదని, నూతన జిల్లాలు ఏర్పాటుతో అశ్వారావుపేట నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు రవాణా కార్యాలయం దూరమైనట్లు చెప్పారు. అశ్వారావుపేట నుండి కొత్తగూడెం వెళ్లడానికి ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని, దూరం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తేగానే వెంటనే అశ్వారావుపేట మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయాలని సియంను కోరగానే 23.30 కోట్లు నిధులు మంజూరు చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు దూరం వెళ్లాల్సి వస్తున్నదని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరామని, అందుకు ముఖ్యమంత్రి సమ్మతి తెలిపారని చెప్పారు. కళాశాల ఏర్పాటుపై నిపుణుల కమిటి విచారణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకు డిగ్రీ కళాశాల ఏర్పాటు కానున్నదని చెప్పారు. నియోజకవర్గంలో 30 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. కేవలం ఈ నియోజకవర్గంలోనే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల క్రింద దాదాపు 100 కోట్లు రూపాయలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు నేటి నుండి రవాణా సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 100 కిమీ దూరంలో ఉన్న కొత్తగూడెంనకు రావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారని నేటితో ఆ సమస్య పరిష్కారమయినట్లు చెప్పారు. కంటివెలుగు కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో ఇప్పటి 2.15 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో రీడింగ్ కంటి అద్దాలు అవరమైన వారికి 59 వేలు పంపిణీ చేశామని చెప్పారు. అలాగే ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు అసరమైన 25 వేల మందిని గుర్తించామని వారిలో ఇప్పటి వరకు 9 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. వేయి అద్దాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన 15 వేలు రానున్న కొద్ది రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కంటివెలుగు కార్యక్రమంలో ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించుకుని, కంటి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిసియంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ జోగేశ్వరావు, జిల్లా రవాణా అధికారి వేణు, యంపిపి, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ రాజిరెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం రూరల్, మార్చి 14 (మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం నూతనంగా సిఐ బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసిన ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి ఆధ్వర్యంలో కలిసిన తేజవత్ పంతులు నాయక్ తోట వీరభద్రం అంబటి సుబ్బారావు ,భానోత్ కృష్ణ ,బానోత్ వీరన్న ,పోలురి రమేష్ ,గునిగంటి సురేష్ , మాలోత్ భోజ్యానాయక్ , గింజుపల్లి గోపాల్ ,బట్టు మధు గుడిసె నాగేశ్వరావు ,బొడ్డు ఉపేందర్ ,బానోత్ సీతారాం ,మద్దెల విజయ్ ,చీకటి శ్రీను ,అజ్మీరా వెంకన్న ,మాలోత్ వినోద్ నాయక్ ,బొల్లం వెంకన్న తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సాంప్రదాయల వేడుకగా ఫ్యామిలీ గ్లోరి



**ఖమ్మం, మార్చి 14 (మనం న్యూస్):** స్థానిక మమత రోడ్ నందుగల శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలంపి యాడ్ పాఠశాలలో ప్యామిలీ గ్లోరి (సంస్కృతి, సాంప్రదాయల వేడుక) ఈ వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను ఉద్దేశించి శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లడుతూ అంతరించి పోతున్న కుటుంబ వ్యవస్థ, మానవ విలువలు కాపాడలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వినయం, విధేయత అలవర్చుకోవాలని చెప్పారు. ఈ వేడుకకు తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాద్యాయులు టిఎల్ఎన్.శర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల పిల్లలకు గౌరవం, భక్తి భావంతో పాటు కుటుంబ సంస్కృతి సాంప్రదాయలను అలవర్చుకోవాలని తెలిపారు, మరియు పిల్లలు వారి వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి గౌరవించుకొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి.జి.యం. చేతన్, ప్రిన్సిపాల్ జి. నాగప్రవీణ, ఏడుకోండలు, వైస్‌ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్ కె.వి.ఆర్, రాజశేఖర రెడ్డి, విష్ణు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సిడిపిఓ



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** లక్ష్మీదేవిపల్లి మండలం లోని కారుకొండ, తెలగ రామవరం,గౌండ్ల రామవరం, అంగన్వాడి కేంద్రా లను మంగళవారం నాడు సిడిపిఓ కనకదుర్గ సందర్శించి స్టాకు రికారడ్స్ తనిఖీ చేశారు. అంగన్వాడీ టీచర్స్ ప్రీస్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారం చెప్పాలని, మూడు సంవత్సరాల నుండి పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రాల లో ఉండాలని, గృహ సందర్శన లు ఎక్కవగా చేసి ప్రీ స్కూల్ సిలబస్ చూపించి , ప్రీ స్కూల్ పిల్లలందరూ అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా గృహ సందర్శనలు చేయాలి అన్నారు. గౌండ్ల రామవరం పరిధిలోని ఎస్సీ కాలనీ సందర్శించి మహిళలతో, గ్రామములో బాల్య వివాహాలు , చిన్నపిల్లల మీద లైంగిక వేధింపులు జరిగి, బడిమానివేసిన పిల్లలు వుంటే 1098 నంబర్ కు ఫోన్ చేయాలని, పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని మహిళలకు సూచించడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తిరుమలాయపాలెం, మార్చి 14 (మనం న్యూస్) :** పిండిప్రోలు గ్రామానికి చెందిన ఎండ మల్ల స్వర్ణ దొండేటి పద్మ మీగడ అంజమ్మ కుటుంబాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఖర్చయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సీఎం సహాయనిధి ద్వారా సహకారం అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండేటి అశ్విని కుమార్ తాతా రవీందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు చామకూరి వెంకట్ గౌడ్ మీగడ సురేష్ పులిగుజ్జు మహేష్ అయితన బోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి



**భద్రాచలం, మార్చి 14 (మనం న్యూస్) :** బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా సంబంధిత గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి( జనరల్ ) ఇన్చార్జి ఆర్ సి ఓ (గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని యు ఆర్ జె సి కళాశాల ల ప్రిన్సిపాల్ తో జూమ్ మీటింగ్ ద్వారా పరీక్షల నిర్వహణపై కళాశాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్న పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్షలు అంటే భయపడకూడదని ,ఒత్తిడికి, భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ఈనెల 15 నుండి ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయనానరు. 15 తేదీనాడు మొదటి సంవత్సరం విద్యార్థులకు ,16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతున్నందున,పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సంబంధిత ప్రిన్సిపాల్ లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 1591 మంది విద్యార్థిని, విద్యార్థులు సెకండ్ ఇయర్ లో 1368 విద్యార్థిని, విద్యార్థులకు బాధ్యత గల ఒక ప్రత్యేక అధికారిని, అధ్యాపకులను ,సంబంధిత ప్రిన్సిపాల్ లు సమన్వయంతో విద్యార్థిని ,విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరడానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పిల్లలకు 34 ఆర్టీసీ బస్సులు, రెండో సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు 33 ఆర్టీసీ బస్సులు ,బస్సు సౌకర్యం లేని సెంటర్లకు ఆటో రిక్షాల ద్వారా వారికి కేటాయించిన సెంటర్లకు ఏమాత్రం ఆలస్యం లేకుండా సకాలంలో చేరుకునే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఓఆర్ఎస్ పాకెట్ తో పాటు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ,మంచినీరు, మజ్జిగ పాకెట్లు ,అందుబాటులో ఉంచుకోవాలని పరీక్షలు సులభంగా రాయడానికి డ్యూయల్ డిస్క్ బల్లలు, మెడికల్ క్యాంపులు, కరెంటు, సరఫరా సక్రమంగా ఉండేలా ముందుగానే చూసుకోవాలి అని అన్నారు. ఎస్ ఓ ఈ ఖమ్మం బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో చేరడానికి 45 మంది విద్యార్థులను గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలని, వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ఇప్పటికే అన్ని రకాల మెటీరియల్స్ కళాశాలకు పంపించడం జరిగిందని, గుండాల ,సింగరేణి, తిరుమలేయపాలెం ,కృష్ణ సాగర్ యు ఆర్ జె సి కళాశాల ప్రిన్సిపాల్ లు మీ కళాశాలలో ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారి పేర్లు నమోదు చేసి ప్రతిపాదనలు తనకు పంపించాలని అన్నారు.

# ఇంటింటికి టిడిపి ప్రారంభం



**తిరుమలాయపాలెం, మార్చి 14 (మనం న్యూస్) :** ఖమ్మం పార్లమెంట్ పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ ప్రారంభించారు. తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు శివారు పాపాయగూడెం , బచ్చోడు, జూపెడ వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి గతంలో ప్రజలకు బడుగు బలహీనవర్గాలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు సేవలు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలను అభివృద్ధిని కరపత్రాల ద్వారా అలాగే సభ్యత్వ నమోదును ఇంటింటికి ప్రచారం చేశారు. మండలం లోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేయాలని మండల నాయకులకు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు ఆయన పిలుపు ఇచ్చారు జూపెడ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపూడి వెంకన్న అనారోగ్యంతో బాదపడుతుంటే అతనిని పరామర్శించి పార్టీ అండగా వుంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల కో ఆర్డినేటర్ నామా ప్రసాద్ మండల నాయకులు ఇస్లావత్ ప్రసాద్, పుసులూరి రమేష్ ఎల్ది శోబన్ రావు ,వీరెల్లి శ్రావణ్ , గడిపూడి రాజేష్ , బొల్లికొండ హనుమంతు , నామా ప్రభాకర్ , నామా పున్నయ్య గోకినపల్లి సత్యం , గ్రామా శాఖల నాయకులు రేపాకుల మధుసూదన్ , రేపాకుల అచ్చయ్య గుంటి వెంకన్న , గుంటి రామక్రిష్ణ , పిడియాల బుచ్చయ్య , పిడియాల సీతారాములు , , పిడియాల అయోధ్య , గుంటి సుధాకర్ , గుంటి యుగందర్, అయితన బోయిన భూపాల్ , బచ్చోడు లో గొరైపాటి క్రిష్ణమోహన్ , శ్రీశైలం, రాంచంద్రు , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన



**సత్తుపల్లి టౌన్, మార్చి 14 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం వాణి విద్యాలయం లో మంగళవారం రోజు నాలుగవ తరగతి, ఐదవ వ తరగతి పిల్లలచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోరంట్ల వంశీ కృష్ణ పర్యవేక్షణలో చిత్రకళ ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగినది. ఈ చిత్రకళా ప్రదర్శనను పాఠశాల కరస్పాంటెంట్ ఒగ్గు భవాని రెడ్డి చెల్లెలైనా మందపాటి అమ్మాజీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనత్మకతను వెలికి తీసే ప్రయత్నమే ఈ చిత్రకళ ప్రదర్శన అని, ఈ చిత్రకళ లు చాలా ప్రాచీనమైన చరిత్ర కలవని, ఇలా ప్రదర్శనలు జరపడం వలన పిల్లలకు చిత్రకళ పట్ల ఒక అవగాహన ఏర్పడుతున్న ఉద్దేశంతో ఇలా ఏర్పాటు చేశామని, మాకు ప్రతి కార్యక్రమానికి సహకరిస్తున్న కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి కి, పిల్లల తల్లిదండ్రులకు, తోటి ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన వారిలో మొదటి బహుమతి ఆర్.గౌతమ్ రిత్విక్, రెండో బహుమతి వి.చేర్వి భూమి, మూడో బహుమతి పి.రోహిత్ గెలుపొందినట్లు యజమాన్యం తెలియజేశారు..



## ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, మార్చి 14 (మనం న్యూస్):** సత్తుపల్లి మండలం తాళమాడ గ్రామానికి చెందిన ఉండివెల్లి వెంకటేశ్వరరావు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో బిఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య అందచేశారు. ఎమ్మెల్యే వెంట గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు తదితరులు ఉన్నారు.

# రెజొనెన్స్‌లో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**ఖమ్మం టౌన్, మార్చి 14 (మనం న్యూస్)** : నగరంలోని స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల ''వీడ్కోలు వేడుక'' పిల్లల నృత్యాలు, ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశిస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిధులుగా అడిషనల్ కలెక్టర్ యన్. మధుసూదన్, రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు , కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో అడిషనల్ కలెక్టర్ యన్.మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావిసమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను, క్రమశిక్షణ, సాంకేతికత, సృజనాత్మకత, పఠనాసక్తి, శారీరక, మానసిక నైపుణ్యాల విషయంలో రాజీ పడకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ది ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో ఎక్కువ 10 జి.పి.ఎ.లు సాధించాలంటూ ఆశిస్సులు అందించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ''వీడ్కోలు''ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ 10వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటూ చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ మంచి మార్కులతో అందరూ 10వ తరగతిలో మంచి జి.పి.ఎ.లను సాధించాలని కోరుకుంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.







# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## – రెండు కేంద్రాలు...1077 మంది విద్యార్థులు



**కారేపల్లి, మార్చి 14 (మనం న్యూస్)**: :ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లు పూర్తైయ్యాయని పరీక్షా కేంద్రాల చీఫ్ సుపరిడెంట్‌లు ఏ మోహన్, రాంప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలొ ఆయన మాట్లాడుతూ నేటి నుండి జరగనున్న ఇంటర్ పరీక్షలకు కారేపల్లి మండల కేంద్రంలొని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాలలొ కారేపల్లి, కామేపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వజూనియర్, ఆదర్శ, కేజిబివి, మైనార్టీ, తెలంగాణ సంక్షేమ కళాశాల గాందీనగర్ కళాశాలలకు చెందిన 1077 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 453 ప్రథమ, ద్వితీయ సంవత్సరం, ఆదర్శ కళాశాలలొ ప్రథమ, ద్వితీయ సంత్సరం 624 మంది విద్యార్థులను కేటాయించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఉదయం 8గంటల నుండి విద్యార్థులను పరీక్షా కేంద్రాలలొకి అనుమతించడం జరుగుతుందన్నారు. నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించబోమని, నిర్ణీత సమయానికి కంటే ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

# మండలంలో పర్యటించిన రాందాస్ నాయక్



**కారేపల్లి రూరల్, మార్చి 14 (మనం న్యూస్)** :వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాళోత రాందాస్ నాయక్ మంగళవారం మండలంలొ విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలొని భాగ్యనగర్ తండాలొ భూక్యా పద్మ అనేమహిళ అనారోగ్యంతొ మృతి చెందడంతొ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కారేపల్లిలొ మాజీ విలేఖరి, సిపిఎం నాయకుడు నర్సింగ్ ఉమామహేశ్వరరావు అనారోగ్యంతొ భాదపడుతున్న విషయాన్ని తెలుసుకుని ఉమామహేశ్వరరావును పరామర్శించి ఆర్ధిక సహాయం చేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భరత్ నగర్ కాలనీని చెందిన కందూకూరి గురప్ప ఇటీవల గుండెపోటుతొ మృతిచెందారు. విషయం తెలుసుకుని భరత్ నగర్‌లొని ఆయన నివాసానికి వెళ్ళి గురప్ప చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు ఈ కార్యక్రమంలొ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్(టోని), సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్, వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పమ్మి అశోక్, నాయకులు పొదిలి హరినాథ్, గుగులోత్ భీముడు, గుగులోత్ బిక్కు, బోడా సేత్రాం, షేక్ జాని, వాంకుడోత్ గాంధీ, సట్టు వీరభద్రం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుగులోత్ నాగవేణి, షేక్ తౌహిద్, గుగులోత్ హరిలాల్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం



**ఖమ్మం రూరల్, మార్చి 14 (మనం న్యూస్)** : టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, పాలేరు నియోజకవర్గ నాయకులు, ప్రముఖ న్యాయవాది, డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఖమ్మం రూరల్ మండలం, పెద్ద తండ పంచాయతీలోని సాయి గణేష్ నగర్ లో గల, క్యాంపు కార్యాలయంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ శుభశ్రీ, డా. బాలు ప్రారంభించారు. సుమారు 40 మంది మద్ది అభిమానులు ఈ సందర్భంగా రక్తదానం చేశారు. అనంతరం అందరికి లంచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతమల్ల రవి కుమార్ , మామిడి వెంకన్న, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల శ్రీనివాస్ రావు, నాగండ్ల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ మాతల రామకృష్ణ , లక్ష్మి నారాయణ, గుడిచుట్టు గోపాల్ రావు, గొర్లె కాపారుల సంఘం ప్రెసిడెంట్ ఆడెపు ఆంజనేయులు, జాలు సార్, పవన్ సార్, పోటు అభిలాష్ చౌదరి, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు గుమ్మడెల్లి నరేష్, రమేష్, హరినాద్ నాయక్ , రాహుల్ నాయక్, దేవేందర్ నాయక్, అరే మనాకర్ రెడ్డి, తిప్పిరెడ్డి పవన్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కార్తీక్, మురళి, జయవంత్, కృష్ణ, గుంటూరు నాగరాజు, వేణు, వెల్తూరీ వీర కుమార్, బొడ్డు ఉమేష్, ఉమా మహేశ్వర రావు గుప్త, , మోర్తాల వీరారెడ్డి, ఆళ్ల సాయి చౌదరి, బత్తుల రాజేష్, సిరిగద్దె రాజేష్, కేతారపు ఉపేందర్, నరేష్, వినోద్, మద్ది సంగిరెడ్డి, వెంకటరెడ్డి, బాబు తో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు , యువత పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఉపకార వేతనానికి ఎంపికైన మంగళగూడెం విద్యార్థులు

**ఖమ్మం రూరల్, మార్చి 14 (మనం న్యూస్)** :





గత డిసెంబర్ నెలలో జరిగిన జాతీయస్థాయి ( నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్) కు జరిగిన ఎంపిక పరీక్షలో మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు కొమటి వరణ్ తేజా ,కొమటి గౌతమీలు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ వేముల దేవేందరమ్మ, గ్రామ సర్పంచ్ యండపల్లి రాధిక తదితరులు ఎంపికైన విద్యార్థులను మరియు వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు డివిఎన్.రెడ్డి ని అభినందించారు.

# వెంకన్న ఆశయాలను కొనసాగిస్తాం

## – సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**తిరుమలాయపాలెం, మార్చి 14 (మనం న్యూస్)** : కామ్రేడ్ దోనేపల్లి వెంకన్న ఆశయాలను కొనసాగిస్తాం . అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తెలిపారు మంగళవారం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో దోనేపల్లి వెంకన్న ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతు తిరుమలాయపాలెం మండలం జూపే డ గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపల్లి వెంకన్న ప్రథమ వర్ధంతి సభ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్ష జరిగింది ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు మండలంలో పార్టీ విస్తరణ కోసం వెంకన్న అహర్నిశలు కృషి చేశాడని ఆయన ఆశయాలు ముందుకు తీసుకోవటంలో అందరూ కార్యకర్తలు అందరూ కంకణ బదులు కావాలని ఆయన పిలుపునిచ్చారు ముందుగా ఆయన యొక్క స్మార్ట్ స్తూపానికి పూలమాలేసి నివాళి అర్పించారు యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ కొమ్ము శ్రీను అగిరేకుల నరసయ్య మెరుగు దోనెపెల్లి వినయ్ దోనేపల్లి నాగమణి గడ్డం రవీందర్ రెడ్డి ఇందుర్తి కృష్ణారెడ్డి జిల్లా అయోధ్య మట్టి గురవయ్య తదితరులు పాల్గొన్నారు




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**భద్రాచలం, మార్చి 14 (మనం న్యూస్)** : పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ రీసైక్లింగ్‌అనే అంశంపై ఎస్ ఎఫ్ డి భద్రాద్రి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య , స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొన్నారు.ప్రస్తుత సమాజంలో మన అవసరాలకు ప్లాస్టిక్ వాడకాలు అనివార్యమయ్యాయి కావున వాటిని మళ్లీ మళ్లీ పునరుత్పత్తి చేసి మనం ఉపయోగించుకున్నట్లయితే పర్యావరణాన్ని పరోక్షంగా పరిరక్షించినట్లే అవుతుందని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు గుర్తు చేయడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాలను సాధ్యమైనంతవరకు తగ్గించే ప్రయత్నంలో విద్యార్థులంతా సహకరిస్తూ, సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని తెలియజేయడం జరిగింది. ప్లాస్టిక్ రైతు సమాజం కోసం విద్యార్థులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములై భవిష్యత్ తరాలకు అవసరాలను ఎలా మలుచుకోవాలి మార్గ నిర్దేశకులుగా ఉండాలని ఈ సందర్భంగా తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ ,ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బానోత్ శ్రీకాంత్ ,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ లోకేష్, కళాశాల ప్రెసిడెంట్ బాలాజీ ,వాసవి ఉషా, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు ములిశెట్టి నిఖిల్ , సాయి కిషోర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావాలి

## – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



**ఖమ్మం, మార్చి 14 (మనం బ్యూరో) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ నెల 16న ప్రారంభించనున్న హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అఖిలభారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు సీఎల్పీ నేతగా ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో ప్రారంభమై ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని 39 నియోజకవర్గాలలో 1365 కిలోమీటర్ల మేర యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలో భాగంగా మూడు బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల, హైదరాబాద్ శివార్ తో పాటు, ఖమ్మంలో పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు, అవసరాలు, ఆశయాలను కాంగ్రెస్ ఎజెండాగా మార్చుకొని ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి మేరకు సీఎల్పీ నేత బట్టి విక్రమార్కతో కలిసి అడుగులో అడుగు వేయాలని పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపు గా సీఎల్పీ నేత, మధిర అసెంబ్లీ నియోజక వర్గ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నిర్వహించ తలపెట్టిన హాత్ సే హాత్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. బీ ఆర్ ఎస్ అరాచకాలను రాష్ట్రవ్యాప్తంగా ఎండగట్టడానికి మన ఖమ్మం జిల్లా వాసికి దక్కడం చాలా సంతోషకరమన్నారు. భట్టి విక్రమార్క కి మద్దతుగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలని కోరారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఆత్మగౌరవం తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పాదయాత్రలో భట్టి విక్రమార్క ప్రజలకు వివరించనున్నారు. ఈ సమావేశంలో వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుదుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటే శ్వర్లు,పల్లెబోయిన భారతీచంద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,బానోత్ బాలాజీ నాయక్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## – రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**మణుగూరు, మార్చి 14 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సింగరేణి అతిథి గృహంలోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పలు శాఖల అధికారులతో పినపాక నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, నియోజవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధించిన వివరాలను వారికి సంబంధిత అధికారులు వారికి అందజేశారు, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగితిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, అశ్వాపురం జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, పినపాక మండలం ఎంపీపీ గుమ్మడి గాంధీ, మణుగూరు ఎంపీపీ కారం విజయ కుమారి, ఆళ్లపల్లి ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నిక్షయ్ దివాస్‌పై అవగాహన కలిగి ఉండాలి

**భద్రాచలం, మార్చి 14 (మనం న్యూస్) :** క్షయ వ్యాధి అనేది మైకోబాక్టీరియం ,ట్యూబర్క్యులోసిస్ అని పిలవబడే బ్యాక్టీరియా ద్వారాసంక్రమించే ప్రాణాంతక వ్యాధి అని యం ఎల్ హెచ్ పి భావన తెలిపారు. మంగళవారం నాడు భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీ సబ్ సెంటర్ లో ఆమె మాట్లాడుతూ టిబి వ్యాధి ప్రభావం ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది మెదడు ,వెన్నుపూస, వంటి ఇతర భాగాలపై కూడా ప్రభావం చూపుతున్నది ఆమె అన్నారు. గాలి ద్వారా వ్యాప్తంగా వ్యాధి. వ్యాధి సోకినప్పుడు తుమ్మి వేయడం దగ్గుద్వారా సక్రమిస్తుందని ఆమె తెలిపారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు లో జ్వరం, దగ్గు ,రాత్రిపూట చెమటలు ,బలహీనత ,బరువు తగ్గటం, ఆకలి




లేకపోవడం కఫంతో కూడికున్న దగ్గు ఇలాంటి లక్షణాలు వ్యక్తి కలిగి ఉంటారని ఆమె అన్నారు. వెంటనే వైద్యులను సంప్రదిస్తే చికిత్స ద్వారా నయం అవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ ,బాబురావు ,వెంకట్ ,సుజాత ఆశ వర్కర్లు హాజరయ్యారు

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్

**దుమ్ముగూడెం, మార్చి 14 (మనం న్యూస్):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెంలో ఇంటర్ పబ్లిక్ పరీక్ష కేంద్రాన్ని తహశీల్దార్ చంద్రశేఖర్ మంగళవారం పరిశీలించారు. ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ సూపర్డెంట్ ఎల్. వెంకటేశ్వర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె గరుడాచలం తెలియజేశారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని, 144 సెక్షన్ నిబంధన అమలులో ఉంటుందని తహశీల్దార్ తెలియజేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 282 మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 217 మొత్తం 499 మందిహాజరవుతారని ఈ పరీక్ష నిర్వహణకు 15 మంది ఇన్విజిలేటర్లుగా వ్యవహరిస్తారని పరీక్షల నిర్వహణ అధికారి తెలియజేశారు.




# రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ డకౌట్ ఖాయం..!

**– మీ కథేంది... మీ చరిత్రేంది... మాకు తెల్వదా...?**

**– పెయిడ్ ఆర్టిస్టులు... ప్యాకేజీ ఆర్టిస్టులను పెంచి పోషించేది మీరు**

**– ఒక చోట కూర్చుని మీడియా సమావేశం పెట్టలేని మీరా...? పొంగులేటి గురించి మాట్లాడేది...?**

**– పొంగులేటి వర్గనేతలు మువ్వా, బేబి స్వర్ణకుమారి, పిడమర్తి రవి, డాక్టర్ కోటా రాంబాబు**



**ఖమ్మం, మార్చి 14 (మనం బ్యూరో) :** పెయిడ్ ఆర్టిస్టులు.... ప్యాకేజీ ఆర్టిస్టులను పెంచి పోషించే మీరా...? పొంగులేటి శీనన్న గురించి మాట్లాడేది... మీ కథేంది...మీ చరిత్రేంది...? పదవులు పొందేందుకు మీరు ఎలాంటి అడ్డదారులు తొక్కారు అనే విషయాలు మాకు తెలియవా...? రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బీఆర్ఎస్కు డకౌట్ చేయడం ఖాయమని, గతంలో మాదిరిగా ఒకటి అర సీటు కూడా దక్కనివ్వబోమంటూ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వర్గ నేతలు మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, పిడమర్తి రవి, డాక్టర్ కోటా రాంబాబు తదితర ముఖ్యనేతలు బీఆర్ఎస్ పార్టీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే వెంకటవీరయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ లపై నిప్పులు చెరిగారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఏ విధమైన వాగ్దానాలు చేసింది... అవి ఎంత మేర నెరవేర్చిందనే విషయాలను శీనన్న సభా ముఖంగా ఎత్తిచూపారన్నారు. రెండు సార్లు అధికారం ఇచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలేదని ఆధారాలతో సహా మాట్లాడితే వాటిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు నోటికి ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు పేల్చుతున్నారని ఆరోపించారు. మంత్రి పువ్వాడ అజయ్ ఓ దగ్గర, మిగిలిన నేతలంతా ఓ దగ్గర విలేకరుల సమావేశాలు వేరువేరుగా ఏర్పాటు చేశారని ఒక చోట కూర్చుని మీడియా సమావేశం పెట్టే సఖ్యత లేని మీరా..? పొంగులేటి గురించి మాట్లాడేది అంటూ విమర్శించారు. మంత్రిని ఓ వర్గం చేసే ప్రయత్నం జరుగుతుందనే విషయం కూడా గ్రహించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. మూడు లక్షల మంది ఓటర్లు ఉన్న ఖమ్మం నియోజకవర్గంలో 1250 ఇళ్లు మాత్రమే మంజూరు చేశారని దీనిని అభివృద్ధి అంటారా మంత్రి గారు అంటూ విమర్శించారు. సీతారాం ప్రాజెక్టు మొదలు పెట్టి ఏడేళ్లు అవుతున్నా పూర్తి చేయలేదని శీనన్న విమర్శించడం తప్పు అని ప్రశ్నించారు. పెచ్చులు ఉడుతున్న రోడ్లకు ప్యాచ్లు వేయడం, కొత్తగా కట్టిన బస్టాండ్, మున్సిపల్ భవనాలు వర్షాలకు కురవడం అభివృద్దా అని ప్రశ్నించారు. డబ్బు రాజకీయాలు చేసేదేవరో అర్థమవుతుందని గత ఎన్నికల్లో ఒక సీటు గెలిచి మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు పదవులు, డబ్బులను ఆశ చూపించి పార్టీలోకి లాక్కుంది మీరు కాదా అని ఘాటు విమర్శలు చేశారు. శీనన్నది ప్రజాబలం... మీది మదబలం అనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. తెదేపాలో ఉంటూ కాంగ్రెస్కు కోవర్టుగా పనిచేసిన సండ్రకు శీనన్న గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? ఆంధ్రసరిహద్దులో లిక్కర్ దందా, జూదం, కోడి పందాలతో పబ్బం గడుపుకునే సండ్రనా శీనన్న గురించి మాట్లాడేది ఎవరైనా వింటే నవ్విపోదురుగాక..! పొంగులేటి శీనన్న దయతో జెడ్పీచైర్మన్ గా ఎదిగిన లింగాల కమల్ రాజు నీతి, నిజాయతీ, విశ్వసనీయత గురించి మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. దళిత నాయకుడిగా ఎంతమందికి మూడు ఎకరాల భూమిని ఇప్పించావని లింగాల కమల్రాజును ప్రశ్నించారు. ఒకటి మాత్రం నిజం రాబోవు కురుక్షేత్రంలో శీనన్న సునామీలో బీఆర్ఎస్ నేతలంతా కొట్టుకుపోవడం ఖాయమంటూ సమావేశాన్ని ముగించారు.

# అలుపెరగని పోరాట యోధుడు రాయల..



**తిరుమలాయపాలెం, మార్చి 14 (మనం న్యూస్) :** సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకుడు అలుపెరగకుండా ప్రజా ఉద్యమంలో నిలిచినవాడు, నిస్వార్ధంగా ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన పిండిప్రోలు సర్పంచి కామ్రేడ్ రాయల నాగేశ్వరావు మరణం తీరని లోటని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల నాయకులు కామ్రేడ్ కొత్తపెల్లి వెంకటరెడ్డి అన్నారు. పిండిప్రోలు గ్రామంలో రాయల నాగేశ్వరావు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు. నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు. వారి కుమారుడు రాయల రాజా. నా రెడ్డి నరసింహారెడ్డి. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ హస్నాబాద్ గ్రామ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి వీరారెడ్డి. వార్డు మెంబర్ ముదిరెడ్డి వెంకట్రెడ్డి. మందడి సీతారాం రెడ్డి. ఒంటికొమ్ము బిక్షం రెడ్డి. ఎడ్లపల్లి నవీన్. మీగడ సైదులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ..

## –ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్

## –ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం



**కరకగూడెం, మార్చి 14 (మనం న్యూస్):** మానవసేవే మాధవసేవ, అభాగ్యులకు ఎల్లప్పుడూ ప్రతీ ఒక్కరూ అండగా ఉండాలని ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంగోరుగూడెం వలస ఆదివాసీ గ్రామస్తులకు వారి గ్రామంలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా సమక్షంలో సీఐ చేతుల మీదుగా దోమ తెరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతీ ఒక్కరిని ఎదో రూపంలో ఆదుకొని ముందుకు సాగాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు ప్రశంసనీయంమని కొనియాడారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు షేక్ సోందుపాషా మాట్లాడుతూ.. పేదలకు ఎల్లప్పుడూ సాయపడడంమే తమ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యంమని సుమారు 100 దోమ తెరలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై జీవన్ రాజ్, పోలీస్ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాశక్తి లక్ష్మి దేవి జాతర మహోత్సవం

## – జోగా వంశీయుల ఆరాధ్య దేవత జాతర

## – ఏఈడబ్ల్యూసిఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు



**ఆళ్లపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** జోగవంశీల ఆరాధ్య దైవం లక్ష్మీదేవి జాతర మహోత్సవం 16 నుండి 18 వరకు వేలాది జన సమూహంతో, ఆదివాసి నృత్యాల నడుమ గుండాల మండలంలోనీ తూరుబాక గ్రామంలో నిర్వహించబడునని ఏఈడబ్ల్యూసిఏ జిల్లా కార్యదర్శి జోగ రాంబాబు అన్నారు, జాతర నిర్వహణ గురువారం రోజున గుడిలో లక్ష్మీదేవి ప్రతిష్టాపన, కుంకుమ పూజ అనంతరం గుడి మేలుకొలుపు జరుపబడునని, శుక్రవారం లక్ష్మీదేవి ఊరేగింపు, గంగా స్నానం అనంతరం దేవత మూర్తుల నాట్య ప్రదర్శన జరుపబడును, శనివారం దేవతకు భక్తిశ్రద్ధలతో భక్తులు మోకులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఈ జాతరకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు రేగ కాంతారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు, భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ



**కరకగూడెం, మార్చి 14 (మనం న్యూస్):** మండలంతో సమత్ బట్టుపల్లి పంచాయతీ కి చెందిన గ్రామానికి చెందిన యర్రం సౌందర్య, భర్త వెంకటేశ్వర్లు 16 వేల, పున్నం సావిత్రి భర్త సమ్మయ్య 14 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లను ఎంపీపీ రేగా కాళికా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య పంపిణి చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిరుపేదల ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ ఊకె.రామనాధం ఉపాధ్యక్షులు పోగు వెంకటేశ్వర్లు,ఆత్మ కమిటీ డైరెక్టర్ కొంపెల్లి పెద్ద రామలింగం,ఎలిపేద్ది శ్రీనివాసరెడ్డి,రేగా సత్యానారాయణ,గొగ్గలి నరసయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల ప్రవీణ్,ఎలగొండ.వెంకటేశ్వర్లు, రాజమల్ల.హరీష్, నిట్ట సుందరావు పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధి

## – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి) :** పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఎన్ కె నగర్, విద్యానగర్ గ్రామపంచాయతీలో సుమారు 2.15 కోట్ల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదిన అభివృద్ధి చెందుతోందని, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తోందని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, డిఎస్పీ అబ్దుల్ రెహమాన్, ఎంపిడిఓ రమేష్, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిఓ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఎంపీటీసీ లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, నాయకులు కాసుల వెంకట్, సర్పంచులు ధనలక్ష్మి, లక్ష్మి, గోవిందు, ఉప సర్పంచ్ లక్ష్మి, శ్రీహరి, వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ నాయకులు బికసాని నాగేశ్వరరావు, కాసాని శ్రీనివాస్ రెడ్డి, పెయింటర్ రాజేష్, బొడ గణేష్, టీబీజీకేస్ నాయకులు తిరుపతిరావు, లక్ష్మణ్ నాయక్, ఎలుక చందర్, రవి, రామారావు, గోపి, రాజా, గడ్డం వెంకటేశ్వర్లు, కుమారస్వామి, పోకల నగేష్, చందా రమేష్, తొగర రాజశేఖర్, హెమ్లు, కాంట్రాక్టర్ సురేష్, బాదావత్ శ్రీకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేలల్లో దరఖాస్తులకు పదుల్లో ఎంపికలా...?

## – రుణాల యూనిట్ల సంఖ్య పెంచి మైనార్టీ నిరుద్యోగులకు న్యాయం చేయాలి

## – లబ్ధిదారుల ఎంపిక కేంద్రం ఎదుట సిపిఐ ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి) :** మైనార్టీ రుణాలకోసం వేల సంఖ్యలో నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకుంటే పదుల సంఖ్యలో యూనిట్ల ఎంపిక పరిమితి విధించడం సరైందికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో మైనార్టీ రుణాల లబ్దిదారుల ఎంపిక కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం కార్యాలయం ఎదుట బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్పాషా మాట్లాడుతూ జిల్లా వ్యాపితంగా రుణాలకోసం ఐదు వేల మందికిపైగా నిరుద్యోగ మైనార్టీలు దరఖాస్తులు చేసుకుంటే కేవలం 70 యూనిట్లను మాత్రమే ఎంపిక చేస్తూ ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో 408 మంది దరఖాస్తులు చేసుకుంటే 14 యూనిట్లకు ఎంపిక నిర్వహించడమేంటని ప్రశ్నించారు. ఎన్నో ఎండ్లుగా మైనార్టీ రుణాలకోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రభుత్వం నిరాశే మిగిల్చిందన్నారు. తక్షణమే యూనిట్ల సంఖ్యను



పెంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని, ఎస్సీ, బిసి, ట్రైకార్ లోన్లకు దరఖాస్తులు ఆహ్వానించి రుణాలు మంజూరు చేసి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, బోయిన విజయ్ కుమార్, జహీర్, చింతాల రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పిన పూజ



**అశ్వారావుపేట, మార్చి 14 (మనం న్యూస్) :** అశ్వారావుపేట నియోజకవర్గంలో బుదవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు రాయడానికి సిద్ధం అవుతున్న తమ్ముళ్లకు చెల్లెళ్లకు టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ శుభాకాంక్షలు తెలిపారు. పరీక్ష భయంతో, ఒత్తిడి తో కాకుండా మీరు మీకున్న ఆత్మధైర్యంతో, బాధ్యతగా రాయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

# ఇండ్లు లేని పేదలు తహశీల్దార్ ముట్టడికి తరలిరావాలి

## – మేదరబస్తీ రైల్వే నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి : సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి) :** ఇండ్లు లేని పేదలు, అర్హత సాధించి డ్రాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని పేదలు తహశీల్దార్ ముట్టడికి తమ దరఖాస్తులతో తరళిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. బుధవారం నిర్వహించ తలపెట్టిన తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమ ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని వివిధ బస్తీల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని 36 వార్డుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకోసం సుమారు ఆరు వేల మంది దరఖాస్తులు చేసుకుంటే అధికారులు మూడు వేల మందిని అర్హులుగా తేల్చారని, వీరిలో కేవలం 700 మందిని డ్రాపద్ధతిలో ఎంపిక చేసి మిగిలిన పేదలను నిరాశపర్చారన్నారు. అర్హత పొందిన ప్రతీ పేదవాడికి గృహ వసతి కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. పట్టణంలోని మెదరబస్తీ రైల్వే నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. ఈ మేరకు గురువారం తహసిల్దార్ను కలిసి వినతిపత్రం అందించారు. తొలుత కార్యాలయంలో బైఠాయించి ధర్నా చేశారు. ప్రతినిధి బృందంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, కౌన్సిలర్ పి.సత్యనారాయచారి, నాయకులు చింతాల రాజు, సి.హెచ్.నాగయ్య, రైల్వే నిర్వాసితులు ఉన్నారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి) :** హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ మంగళవారం తీర్పు చెప్పారు. చర్ల మండలం పెద్ద మెడిసిలేరు కాలువ గుంపుకు చెందిన సోయం నరసమ్మ 2022 జూన్ 6న తన భర్త సోయం కామయ్య (56)సారా త్రాగేందుకు వెళ్ళినాడని తన బిడ్డ విజయలక్ష్మిని తన భర్తను తీసుకొని రావడానికి పంపించిందని, తన తమ్ముడు నర్సింహరావు ఉన్నందువల్ల తన కూతురు ఇంటికి తిరిగి వచ్చిందని, తదుపరి జిసిసి స్టోర్స్ ముందు తన భర్త పడి ఉన్నాడని రక్త గాయాలు అయి రక్తం కారుతున్నదని ఊళ్లో వాళ్ళు అనుకుంటున్నారని తెలిసి పోలీసు వారికి ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సు ఏ రవివర్మ కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి అశోక్ దర్యాప్తులో భాగంగా పెద్ద మీడిసీలేరు గ్రామానికి చెందినసోడి పాపారావు తన భార్య వెంకటమ్మ అనారోగ్యంతో చనిపోవడానికి కారణం చేతబడి చేసి మంత్రాలు వేసినందు వల్లనే తన భార్య చనిపోర్చియందని సోయం కామయ్యను చంపానని అంగీకరించాడని దర్యాప్తులో కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసినారు. కోర్టులో పదిమంది సాక్షుల విచారణ అనంతరం నిందితుడు సోడి పాపారావుపై నేరం రుజువైనాదున, కోర్టు జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి ప్రాసిక్యూషన్ నిర్వహించారు ఎన్.వీరబాబు, చెర్ల నుండి కోర్టుపిసి జి. సైదులు సహకరించారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిండు ప్రాణాలు బలవుతున్నాయి

## – అసంపూర్తి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి



**ఎర్రుపాలెం, మార్చి 14 (మనం న్యూస్):** ఆర్ అండ్ బి వారి నిర్లక్ష్యానికి ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ఎంతోమంది చనిపోతున్నారు ఎర్రు పాలెం మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామం వద్ద క్రొత్త చెరువు దగ్గర గల కాల్వర్ట్ గత రెండు సంవత్సరాల నుంచి పూర్తి కాకపోవటం వలన గత రెండురోజుల క్రితం బైక్స్ ప్రమాదం జరగటం వలన ఒకరు మృతి చెందగా మరి ఒకరికి సీరియస్ గా ఉంది .ఈ ప్రాంతంలో అనేకమైన ప్రమాదాలు జరగటం వల్ల ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుంది అని అదేవిధంగా కల్వర్ట్ నిర్మాణం పూర్తి చేయకుండా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేస్తూ .వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని అయ్యవారిగూడెం గ్రామా సర్పంచ్ గోసు రామారావు , భీమవరం గ్రామా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి , సిపిఎం పార్టీ సెక్రటరీ వీరయ్య , కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నరసింహారావు, మండల తెలుగు యువత, మండల టీడీపీ కాంగ్రెస్ సిపిఎం పార్టీ నాయకులు ,ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# ఉచిత ఆరోగ్య మేళా




**అన్నపురెడ్డిపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో ఆరోగ్య మేళ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి గురించి ప్రజలకు డాక్టర్ ప్రియాంక మంగళవారం ఆరోగ్య ఉప కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షయ వ్యాధి ద్వారా ఏ ఏ అవయవాలు చికిత్స గురించి, క్షయ వ్యాధిని అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగిందని, ప్రైవేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలు సేవలు అందిస్తున్నారు. నిరంతరం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, నీక్షయ పోషణ యోజన పథకం క్రింద ప్రభుత్వం క్షయ వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల 500 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యధికారి తన్మయి, పంచాయతీ కార్యదర్శి గురునాథం, హెల్త్ సూపర్వైజర్లు నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది హేమలత, జయలక్ష్మి, ఆశా వర్కర్లు సునీత, రావేలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడికి సండ్ర పరామర్శ

**సత్తుపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :**

సత్తుపల్లి పట్టణానికి చెందిన బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు గాయమై నడవలేని స్థితిలో ఉండటంతో సత్తుపల్లి పట్టణ వార్డు అధ్యక్షులు బెల్లంకొండ రాము ద్వారా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని తెలపటమే కాకుండా ఏదైనా అవసరం అయితే ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమమహేశ్వరరావు,ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి , వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, రవీందర్ రెడ్డి , మల్లూరు అంకమ్మ రాజు, వనమా వాసు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఫీ, తెలగారపు సతీష్ తదుతరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు క్యాంపును తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

**మధిర, మార్చి 14 (మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిప్యూటీ డీఎంహెచ్వో )డాక్టర్ రాంబాబు మండలం పరిధి లోనీ పీహెచ్సీ దెందుకురును ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికారడ్స్ రిపోర్ట్ లు పరిశీలించి ప్రజలు కు అందించే ఆరోగ్య సేవలు గురించి పిహెచ్సి వైద్యులు డా. పృథ్విని, పారా మెడికల్ సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, ఓపి సేవలు డెలివరీలు మొదలగు విషయాలు వైద్య సిబ్బందినీ అడిగినారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భరత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా పిహెచ్సి పరిధి లో పలు చోట్ల టీబీ పై ప్రజలకు పారా మెడికల్ సిబ్బంది ద్వారా అవగాహన టీబీ పేషెంట్ల సేవలు గురించి టీబీ సిబ్బందికీ పలు సూచనలు ఇస్తూ ఒక టీబీ పాజిటీవ్ వ్యక్తికీ వైద్య పరీక్షలు చేసి వ్యక్తి గత కౌన్సలింగ్ డా. రాంబాబు నిర్వహించడం జరిగింది. అనంతరం మధిర టౌన్ లో రాయపట్నం రోడ్డు లో షాధిఖానా లో జరుగుతున్న తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రాం సందర్శించి కంటి మిషన్ పని తీరు సిబ్బంది అందించే సేవలు గురించి అరా తీశారు.ఏది ఏమైనా ప్రజలకు అందుబాటులో ఉండి పారా మెడికల్



సిబ్బంది వైద్య సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని డా. రాంబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వి కంటి వెలుగు డా. ప్రశాంత్ డాక్టర్ సునీత, పి హెచ్ ఎన్ గోలి రమాదేవి , హెచ్ఈవో సనప గోవింద్ , హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, హచ్ వి కౌసెల్య , టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్ వైజర్ శివ , పిహెచ్సి స్టాఫ్, ఇతర పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మధిర రైల్వేస్టేషన్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

## – డీఆర్ఎంకు బీఆర్ఎస్ నాయకుల వినతి

**మధిర, మార్చి 14 (మనం న్యూస్):** మధిర రైల్వే స్టేషన్ డిఆర్ఎమ్ వారం సందర్శించారు . మధిర రైల్వే స్టేషన్లో కరోనా కన్నా ముందు హాల్టింగ్ ఉన్న రైళ్లు పద్మావతి, లింక్, సింహపురి, గౌతమి ఎక్స్ ప్రెస్ రైళ్లను మరియు ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం నవజీవన్ ఎక్స్ ప్రెస్ లను హాల్టింగ్ ఇప్పించాలని, అలానే స్టేషన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధిర పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ మండలం టౌన్ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఫ్లో లీడర్ వై వి అప్పారావు, కౌన్సిలర్ 19వ వార్డు ధీరావత్ మాధవి, 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి, కో ఆప్షన్ సభ్యురాలు కపిలివాయి భరణి, పార్టీ నాయకులు జెవిరెడ్డి, నాగబాబు, జగన్నాథ చారి, గద్దల రాజా, కొంగర రవికుమార్, అబ్దుల్ కురేశ్, మామిళ్ళపల్లి సతీష్, వేల్పుల శివ, సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు, చలువాది కృష్ణమూర్తి, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు జల్లేపల్లి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# కారల్ మార్క్స్ స్ఫూర్తితో ఉద్యమించాలి

## – సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

**దుమ్ముగూడెం, మార్చి 14 (మనం న్యూస్):** ఈరోజు దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్ ఎలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కారల్ మారక్స్ 140వ వర్ధంతి సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కారల్ మారక్స్ 140వ వర్ధంతిని జరుపుకుంటున్నారని పెట్టుబడిదారుల గుండెలను రైలు లాగా పరిగెత్తించిన మహా నాయకుడు కారల్ మారక్స్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మానవజాతి చరిత్ర మలుపులు గుట్టు విప్పిన మహానుతుడు కారల్ వారక్స్ అని అంతా అతీత శక్తుల పుణ్యపురుషుల సృష్టిగా ఘోషిస్తుంటే ,మానవుడే చరిత్ర నిర్మాత అని మహోన్నత వ్యక్తి కారల్ మారక్స్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి, జిల్లా కమిటీ సభ్యులు కె, బ్రహ్మచారి, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు రమేష్,మర్మం చంద్రయ్య, చిలకమ్మ,యలమంచి శ్రీను బాబు, బోల్లి సత్యనారాయణ, కుమరికుంట్ల సాంబశివరావు, చిన్ను, సున్నం వెంకటేశ్వర్లు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం పట్ల హర్షం : మద్దెల శివకుమార్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి) :** నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం భారతజాతి తెలుగుజాతి మీసం మెలేసి సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిందని, అభ్యుదయ కళాసేవ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బస్టాండ్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మద్దెల శివకుమార్ మాట్లాడుతూ,తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయికి ఎదిగి ప్రపంచమంతా తలెత్తుకునేలా చేసిన క్రియాశీలక సృజనాత్మక డైనమిక్ డైరెక్టర్ బాహుబలి రాజమౌళి నిర్దేశకత్వంలో అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి భారీ నటవర్గంతో భారీ బడ్జెట్ తో చక్కని సబ్జెక్టుతోనిర్మితమై అందరినీ అలరించిన ఆర్ ఆర్ ఆర్ చిత్రంలోని ప్రఖ్యాత మెలోడీ సినీ సంగీత దర్శకులు ఎం ఎం కీరవాణి స్వరపరిచిన నాటు నాటు పాటకు రామ్ చరణ్, ఎన్టీఆర్ లు సంయుక్తంగా అదరగొట్టిన అద్భుతమైన డాన్స్ పెర్ఫార్మెన్స్ కు యావత్ ప్రపంచం ఉర్రూతలూగి ప్రపంచంలోనే అత్యున్నత సినీ పురస్కారమైన ఆస్కార్ అవార్డును వరించడం యావత్ భారత జాతి యావత్ తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకునేలా చేసిందని ఉద్ఘాటించారు. సంఘ సభ్యులు అందరూ హర్షాతిరేకాలతో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని అందరికీ స్వీట్లు పంపిణీ



చేశారు.ఈ కార్యక్రమంలో సినీ నటులు చిత్రపురి కాలనీ సభ్యులు 24 క్రాఫట్స్ సభ్యులు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాండూర్ ధనరాజ్,సింగరేణి లైసన్ ఆఫీసర్ మరియు సంఘ గౌరవ సలహాదారులు కలవల చంద్రశేఖర్, సంఘ అసోసియేట్ అధ్యక్షులు మరియు నిరంతర సేవ తత్పరులు మంద హనుమంతు, చిరంజీవి సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి బి విల్సన్ బాబు, సంఘ సభ్యులు గురువయ్య, నరసింహారావు వంశీ లతోపాటు ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి ప్రముఖ సినీ సంగీత దర్శకులు మల్లాడి మాస్టర్ ఘంటాడి కృష్ణ ప్రఖ్యాత కళాకారులు స్వరధుని ప్రభాకర్ వేణు విద్వాంసుడు సురేందర్ ఆల్ రౌండర్ బిక్షపతి శృతిలయ ఆరట్స్ అకాడమీ అధినేత గానకోగల ఆమని ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు సమాజ సేవకులు కుసుమ భోగరాజ్ నివేదిత ఆరట్స్ అధినేత మధుర గాయకులు సుభాష్ పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ అధినేత మధుర గాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా బీఆర్ఎస్ పథకాలు, బీఆర్ ఎస్ ప్రభుత్వం

## – ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, మార్చి 14 (మనం న్యూస్):** సత్తుపల్లి మండలంలోని రామానగరం, తాళ్లమడలో బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కుల పంపిణీతో పలువురికి పరామర్శలు..



మునిసిపాలిటీలో పలు వార్డులలో పరామర్శలు బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కు పంపిణీ తాళ్లమడ గ్రామానికి చెందిన ఉండవల్లి వెంకటేశ్వరరావు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 2 లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే సండ్ర అందజేశారు.

రామానగరంలో ఒరిస్సాలోని కారు ప్రమాదంలో మృతిచెందిన ఒంటెద్దు వెంకటేశ్వర్లు మృతిచెందిన ఆయన భార్య సరోజినికి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.

సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ

రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబాలు రోడ్డున పడకుండా బీఆర్ఎస్. పార్టీ సభ్యత్వం కలిగిన కుటుంబాలకు రూ. 2లక్షల బీమాను ముందుచూపుతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు చూపుతో అందజేస్తున్నట్లు చెప్పారు.

కేటీఆర్ విజన్ తో ఈ చెక్కులను ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ఆదుకునేందుకు దివ్యదృష్టితో ఈ ఆర్థిక సహాయం అందిసున్నట్లు చెప్పారు.

పేదరికమే గీటురాయిగా పార్టీలకు అతీతంగా, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలను వాడుకుని వదిలేసే సంస్క ృతి ఉంటుంది. కొందరు రాజకీయ నాయకులు పెద్ద పెద్ద మాటలు చెబుతారు కానీ ఆచరణకు వచ్చేసరికి ఉపయోగపడరు. వందశాతం అన్నివిధాల రాజకీయంగా మనకు కలిసొచ్చే గ్రామం రామానగరం. గతంలో ముఖ్యమంత్రి కిరణకుమార్ రెడ్డి వచ్చినప్పటికీ రూపాయి కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తనవంతు పాత్రగా గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చాయి కాబట్టి చాలామంది ముఖ్యమంత్రిని, పార్టీని వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారు. సిద్ధాంత పరంగా విమర్శించాలని, వ్యక్తిగతంగా విమర్శిస్తే ఏ నాయకుడు కూడా రోడ్లపై తిరగలేడని, వారి చరిత్ర ఏమిటో మాకు తెలుసునన్నారు. వారి నాయకుడి ఆర్థిక వనరుల గురించి చెప్పితో ఎక్కడికో పోతుందన్నారు. మాది సిద్ధాంతపరంగా పనిచేస్తున్న పార్టీ, బీఆర్ఎస్ అన్నారు...ముసుగు వీరులు వచ్చి నేడు ప్రభుత్వాన్ని బదనాం చెయ్యాలని, పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు.

మీకోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్న ప్రజలుగా మీరు ఆలోచించాలని కోరారు. సొంత స్థలాల్లో రూ.3లక్షల ఇళ్ల పథకాన్ని రామానగరం గ్రామం నుంచే మొదలు పెడతామన్నారు. ఏ ప్రభుత్వాలు అన్నీ కార్యక్రమాలు చేస్తే మనం చెయ్యడానికి ఏమీ ఉండేవి కావన్నారు. గత సమస్యలను ఎవరూ లేదు. ఈరోజు సామాజిక అవసరాలను తీరుస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ సర్కారేనన్నారు. కులం మతం లేకుండా ఆర్థిక అసమానతలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. రాజకీయ స్వార్థపరులు, అవకాశవాదులు, అవగాహన లేనివారు, ఏదో అవసరం కోసం వచ్చిన వారు, అన్నిరకాలుగా లబ్ధిపొందిన వారంతా ఇప్పుడు విమర్శిస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న ఈ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా అని ఆలోచించాలని ప్రశ్నించారు.

ఇప్పుడు ప్రజలందరికీ కంటివెలుగు పథకం యొక్క స్ఫూర్తితో ఇతర దేశాలు కాపీ కొట్టి పలుచోట్లా అమలు చేస్తున్నా అందరికీ అందడం లేదన్నారు. రైతుబంధును కాపీ కొట్టిన బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన అందరికీ ఇవ్వడం లేదు. రూపాయి లంచం లేకుండా రైతుబంధు, కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ కింద లబ్ది అందుతున్నట్లు చెప్పారు. షుగర్, బీపీ ఉన్నవారికి రెండు రకాల కిట్స్ అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో కేసీఆర్ రాకముందు అనారోగ్యంతో ఉన్నవారిని ఎవరైనా ఆదుకున్నారా..

మీ కళ్ల ముందు అభివృద్ధి ఉందని స్మార్థ పరుల విమర్శలను పట్టించుకోవద్దన్నారు. నిరుపేదల ఇళ్లకే వచ్చి కల్యాణలక్ష్మి, రైతుబందు, రైతుబీమా, బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులను నేరుగా ఇస్తున్నామన్నారు. మనందరి ఆలోచన మేరకు మహిళల పేరుమీదనే ఇంటి పట్టాలను సొంత స్థలాల్లో రూ.3లక్షల సాయం మూడు విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది అన్నారు. ఇది కేవలం చేయూతే అని ఆలోచించాలన్నారు. యావత్ సమాజంలో స్ఫూర్తినింపేలా దళితుల కోసం 125 అడుగులు ఎత్తున అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని వచ్చే నెలలో ఆవిష్కరించబోతుండగా మీరంతా రావాలని పిలుపునిచ్చారు. 18వ తేదీ తర్వాత ఆత్మీయ సమ్మేళనాలు ఉన్నాయన్నారు.కుట్ర రాజకీయాలను మీరంతా ఆలోచించాలని, మనకోసం ఆలోచిస్తున్న ప్రభుత్వాలను, రాజకీయ నాయకులను గమనంలో ఉంచుకోవాలన్నారు. ఇది తీర్పు ఇచ్చే సమయమని, ప్రజాతీర్పు ఇచ్చే అవకాశం మీపై ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న లెక్కలేనన్ని పథకాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని ప్రజలు ఒత్తిడి తెస్తుంటే ముఖ్యమంత్రి గొప్పతనం మనకుమనం అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని కూడా కనపడ్డా కనపడనట్లుగా నటించే కపట సూత్రదారుల చెంపచెల్లు మనిపించేలా మీరంతా ఐకమత్యంతో ఉండి కేసీఆర్కు లబ్ధిదారులు, ప్రజలంతా అండగా ఉండాలని ప్రార్థిసున్నారన్నారు.

# బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**కల్లూరు, మార్చి 14 (మనం న్యూస్):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ద్వారా మండలంలోని యర్రబోయినపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ సమక్షంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలల పరిరక్షణ విభాగము జిల్లా సోషల్ వర్కర్ జె అన్నపూర్ణ పాల్గొని అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను వివరించారు. మానవత్వాన్ని మరిచి మానవ అక్రమ రవాణా జరుగుతుందని, ముఖ్యంగా బాలికలు ఇటువంటి ఘటనలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. కొంతమంది అవగాహన లోపంతో ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చూపించి ,పిల్లలను బడి నుంచి దూరం చేసి వారి జీవితాన్ని పని బాటలకే పరిమితం చేసి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటున్నారంటే కేవలం తల్లిదండ్రులు శ్రద్ధ చూపించకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. బాధ్యత తీర్చుకునే విధంగా పిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని, చిన్నతనంలోనే పిల్లలను కనడం వల్ల అతి తక్కువ వయసులోనే అనారోగ్య పాలై జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే సెక్షన్ 9 ప్రకారం తల్లిదండ్రులకు, సహకరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. అందుకని బాల్యవివాహాలను ప్రోత్సహించ రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమర్లపూడి సామ్రాజ్యం, ఏ సి డి పి ఓ రత్తమ్మ, సూపర్ వైజర్ జై సుజాత, అంగన్వాడి టీచర్లు పి విజయలక్ష్మి, యశోద, ఆదిలక్ష్మి ,ఆశ వర్కర్లు కే మణి, కే తిరుమల, ఎం సువార్త గ్రామస్తులు, పాల్గొన్నారు.




## గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో అధికారుల సమావేశం

**మధిర, మార్చి 14 (మనం న్యూస్):** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు గ్రీన్ ఫీల్ హైవే రైతులతో అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో నిదానపురం, రొంపిమల్ల, గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణం కోసం భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ధర నిర్ణయించింది.గ్రీన్ ఫీల్ హైవే క్రింద పోయిన భూములకు తక్కువ ధరను నిర్ణయించడంతో ఈ ధరకు ఒప్పుకొని రైతుల అధికారుల నిర్ణయించిన రేటుకు మూడు రెట్లు అధికంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు.తక్కువ భూములు కలిగిన రైతులు తమ భూములను గ్రీన్ ఫీల్ హైవేకు ఇవ్వటానికి నిరాకరిస్తున్నట్లు అధికారులకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.గ్రీన్ ఫీల్ హైవే కింద భూములు పోయే రైతులకు నచ్చజెప్పి మార్కెట్ ప్రకారం ధర్నా నిర్ణయించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాథ్ తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కరాటేలో ప్రతిభ కనబరిచిన తెల్దారుపల్లి విద్యార్థులు

**ఖమ్మం రూరల్, మార్చి 14 (మనం న్యూస్) :** మండలంలోని తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు.ఖమ్మం నగరంలోని వర్తక సంఘం భవనంలో ఈనెల 13వ తేదీన జరిగిన కరాటే పోటీల్లో తెల్దారుప్లలి విద్యార్థినిలు ఎం.శ్రీజ, ఎస్ కే. సన,పి.స్పందన, సిహెచ్.కరుణాశ్రీ,జి. వెన్నెల ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థినిలను గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు,రంజాన్ పాషా,దరిపల్లి కోటయ్య,యర్రా నరసింహారావు,కరాటే మాస్టర్,జి.రామకృష్ణ,పడిశాల లక్ష్మణ్,దొనకొండ ముత్తయ్య,అప్పారావు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.



## ఆంధ్రా పోలీసుల అదుపులో పాల్వంచకు చెందిన దొంగ నోట్ల ముఠా

**పాల్వంచ టౌన్, మార్చి 14 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన ఇన్స్టాల్మెంట్ వ్యాపారం చేసే కొంత మంది వ్యక్తులు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,ఛత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాలలోని గిరిజనులను టార్గెట్ చేస్తూ దొంగ నోట్లను గుట్టు చప్పుడు కాకుండా మారుస్తున్నారు.ఈ దొంగ నోట్ల ముఠా సభ్యులు ఇన్స్టాల్మెంట్ వ్యాపారం పేరుతో ఫర్నిచర్,హోం నీడ్స్,పరుపులు,దుప్పట్లు తదితర వస్తువుల పేరిట వ్యాపారం చేస్తూ నకిలీ నోట్లను చలామణి చేస్తుండగా అల్లూరి జిల్లా కూనవరం పోలీసులు పట్టుకున్నారు.వీరి వద్ద నుండి భారీ ఎత్తున దొంగ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.గత రెండు రోజుల క్రితం పాల్వంచ తెలంగాణ నగర్ కు చెందిన ఓ వ్యక్తిని,ఇందిరా కాలనీకి చెందిన ఓ వ్యక్తిని, మంచి కంటి నగరకు చెందిన ఓ వ్యక్తిని మొత్తం నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.ఈ ముఠా వెనుక పాల్వంచలో నేనే ప్రముఖ వ్యాపారస్తుడిని అని చెప్పుకునే ఓ వ్యక్తి ఉన్నట్లు తెలుస్తోంది.కాగా పాల్వంచ పోలీస్ పెట్రోల్ బంక్ లో కూడా ఇటీవల దొంగ నోట్లు వచ్చిన దాఖలాలు ఉన్నాయి.పాల్వంచలో కూడా పోలీసులు దొంగ నోట్ల మార్పిడి విషయంలో దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు



## మండల కేంద్రంలో గడ్డివాములు దగ్ధం



**ఆళ్లపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** ప్రమాదవశాత్తు 4 గండ్డి వాములు దగ్ధమయిన సంఘటన మండల కేంద్రంలోని మార్కోడు చింతొని గుంపు గ్రామాలలో మంగళవారం చోటుచేసుకుంది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మర్కోడు గ్రామానికి చెందిన అనుమోల వెంకన్న, చింతొని గుంపు కు చెందిన కొర్స రామయ్య, కోర్స సతీష్, కొర్స నరేష్, కు చెందిన గడ్డివాములు దగ్ధమయ్యాయని తెలిపారు, ఈ 4 గడ్డివాముల విలువ సుమారు 80 వేలు ఉంటాయని సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా ఎరుగడ్లు పడి ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు వేడుకుంటున్నారు..

# ఫోటోలు దిగి ఫోజులు ఇవ్వడం కాదు నీళ్లు రాని సమయంలో రైతులకు అండగా నీళ్లు ఇవ్వాలి

**– అధికారుల నిర్లక్ష్యంతో సాగర్ నీటి పంపిణీ సమస్య తలైతుంది**

**– ప్రభుత్వ యొక్క పని తీరిపోయింది గాటుగా విమర్శించారు**

**– మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**బోనకల్, మార్చి 14 (మనం న్యూస్) :** బోనకల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.ఆళ్ళపాడు గ్రామంలో పర్యటించిన పొంగులేటి బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆళ్లపాడులోని సాగర్ ఆయకట్టు కింద ఉన్న చివరి భూములకు సాగర్ నీరందక ఎండిపోయిన 30ఎకరాల మొక్కజొన్న పంటలను స్వయంగా వెళ్లి పరిశీలించారు.ఎండిపోయిన మొక్కజొన్న పంటకు ఎకరాకు 75 ఐదువేలు రూపాయలు,వరి కి 75 ఐదువేలు రూపాయలు, మిర్చి పంటలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వానదేవుడు కరుణించడంతో రైతులు ఈ సంవత్సరం అత్యధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు.నాగార్జునసాగర్ ఆయకట్టులో రైతులు చివరి భూములకు నీళ్లు ఇవ్వక అనేక మంది రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి ప్రభుత్వం యొక్క పనితీరుపై ఘాటుగా విమర్శించారు.డిసెంబర్ చివరి వరకు నాగార్జునసాగర్ సర్ ప్లస్ పొజిషన్లో ఉన్నదని,భగవంతుడి దయతో వానదేవుడు కరుణించి ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురిసిన అధికారుల నిర్లక్ష్యంతో సాగర్ నీటి పంపిణీ సమస్య తలైతుందని అన్నారు.ప్రభుత్వంలోని ఏ ఒక్క ప్రజా ప్రతినిధి రైతుల కష్టాలను పట్టించుకోకుండా ఉండడమే ఎండిపోతున్న మొక్కజొన్నలు పంటలకు నిదర్శనం అని అన్నారు.బోనకల్ మైనర్ కింద అనేక మైనర్లలో సుమారు వందల ఎకరాల్లో మొక్కజొన్న ఎండిపోతున్న పరిస్థితిని నేనే ప్రత్యక్షంగా చూశానని అన్నారు. సర్పంచ్ తిరుపతిరావు లాంటివారు నిరాహారదీక్షకు కూర్చున్నా కూడా ఎదో మొక్కుబడి కోసం ఒకటి రెండు రోజులు నీటిని ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్న దౌర్భాగ్యం బాధాకరమని ఈనాడు మండలంలో దాపరిచిందని అన్నారు. మొక్కజొన్న సాగు చేయడానికి రైతులు తమ భార్యల మెడలో పుస్తెలు తాకట్టుపెట్టి వడ్డీలకు అప్పులు తెచ్చిపెట్టి సాగు చేసిన పరిస్థితి నెలకొందని ప్రభుత్వం ఒక్క సెంటు భూమి కూడా ఎండిపోకుండా నీరు అందిస్తామని గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ఆ విధంగా నీరందించిన దాఖలాలు ఎక్కడా కూడా కనపడడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.నాగార్జునసాగర్ లో నీళ్లు ఉంటాయి కానీ రైతు పొలంలోకి మాత్రం నీళ్లు రావని అన్నారు. నీళ్లు వచ్చేటప్పుడు కాలువల వద్దకు వచ్చి ఫోటోలు దిగి ఫోజులు ఇవ్వడం కాదు నీళ్లు రాని సమయంలో రైతులకు అండగా నిలవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు చురకలంటించారు.వ్యవసాయ శాఖ నీటిపారుదల శాఖలు రెండు శాఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నాయని కనీసం నీళ్లు మాకు రావడం లేదని ఆ రైతులు మంత్రిగాని అధికారులు గాని చెప్పే పరిస్థితి లేదని అది కేవలం ప్రగతిభవన్లోనే బందీ అయి ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మర్డర్ చేస్తేనే అది మర్డర్ కాదు మీరు నీళ్లు ఇవ్వని కారణంగా ఆ పంటలు ఎండిపోవడం కూడా మీరు మర్డర్ చేసినట్టేనని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వం చివరి భూముల వరకు నీరందిస్తుందనే నమ్మకంతో రైతులు అపోసప్పుచేసి తమ పంటలను సాగు చేసి ఉన్నారని ఇప్పుడు సరిపడ నీటి పంపిణీ చేయలేక చేతులెత్తేసి రైతాంగాన్ని నిండా ముంచేసిన ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంటకు ఎకరాకు డెబ్బై ఐదువేలు రూపాయలు, వరి కి డెబ్బై ఐదువేలు రూపాయలు, మిర్చి పంటలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటా రాంబాబు,రాపల్లి సర్పంచ్ మందారపు తిరుమలరావు, బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్,జానకిపురం సర్పంచ్ చిలుక వెంకటేశ్వర్లు, ఆల్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు,సీనియర్ నాయకులు ఉమ్మినేని కృష్ణ,కోయినేని ప్రదీప్,భాగం నాగేశ్వరావు,తోటకూర వెంకటేశ్వర్లు,బంధం తిరుపతిరావు,బండి వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

## వైరాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



**వైరా, మార్చి 14 (మనం న్యూస్) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా పట్టణంలోని బాలికల రెసిడెన్షియల్ కళాశాల లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు పట్టణ కేంద్రంలో శ్రీరాములు కోటయ్య, మేకల వీరభద్రం కుటుంబాలను పరామర్శించారు. ముసలిమడుగు గ్రామంలో ఇటీవల చనిపోయిన వేల్పుల వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కేజీ సిరిపురం గ్రామంలో వైరా మాజీ జెడ్పిటిసి సభ్యులు తూము వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గంధం కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పుణ్యపురం గ్రామంలో వాకదాని కృష్ణయ్య కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామంలో కంభంపాటి సురేష్, వాకదాని చిన్న వెంకయ్య కుటుంబాలను పరామర్శించి భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య, వైరా మాజీ జెడ్పిటిసి తూము వెంకటేశ్వరావు, నాయకులు మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఇటుకల మురళి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం, కన్నెగంటి హుస్సేన్, పోటు మధు, సామినేని నాగు, కొరివి నరసింహారావు, రాచర్ల శీను, శీలం సురేందర్ రెడ్డి, మచ్చ రామారావు, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్ రెడ్డి, పంది సైదులు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, తిరుపతి శ్రీను, బండారి తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, సంగేపు వెంకన్న, ఏదునూరి వెంకన్న, గుడిపూడి రామకృష్ణ, రేమళ్ళ గాంధీ, పర్సావెంకట్, శ్రీరాములు, బొగ్గుల వాసిరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

**– ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**

**ఇల్లందు, మార్చి 14 (మనం న్యూస్) :** ఇల్లందు ఐఎఫ్టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కార్యదర్శి తొగర సామిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమం. జిపి కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు నిరసన కార్యక్రమం కార్యక్రమం చేపట్టామని అందులో భాగంగా ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టంగి వెంకన్న. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు. కొక్కు సారంగపాణి.లు పాల్గొని మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రానికి చెందిన జిపి కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) డిమాండ్ చేసింది.గ్రామపంచాయతీలో వాటర్ సప్లై కార్మికుడిగా పనిచేస్తున్న కొంగర బాబు కు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబం గడవక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కొంగర బాబు కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,30% పిఆర్సిని వర్తింపజేయాలని, చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్,చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షులు ఆర్.మోహన్రావు, అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు, నాయకులు తాండ్ర కిరణ్, సుమలత, రాము, మల్లయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## మంగలిగుట్ట వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ కు గ్రీన్ సిగ్నల్

**ములకలపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** మంగలిగుట్ట, పొగళ్లపల్లి, తిమ్మంపేట, గుండాలపాడు గ్రామాల ప్రజల చిరకాల కల నెరవేరనుంది.ఈ ప్రాంత ప్రజల విద్యుత్ సమస్యలకు పరిష్కారం దొరకనుంది. మంగలిగుట్ట వద్ద 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూ.2.93 కోట్ల అంచనా వ్యయంతో దీనిని నిర్మించనున్నారు. ఈ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసే సబ్ స్టేషన్ అత్యధిక దూరం వుండడం మూలంగా అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి.మండల కేంద్రం నుండి దాదాపు 30 కి.మీ దూరంలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ప్రస్తుతం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి జరుగుతుంది. సబ్ స్టేషన్ నుండి అత్యధిక దూరం ఉన్న లైన్ల మూలంగా విద్యుత్ సరఫరాలో లోవోల్టేజి ,నిరంతరం విద్యుత్ అంతరాయం ,తరచు వ్యవసాయ మోటార్లు కాలిపోవడం లాంటి అనేక సమస్యలు వేధిస్తూఉండేవి.సబ్ స్టేషన్ మంజూరుతో ఈ సమస్యలు దూరం కానున్నాయి. ఈ ప్రాంత రైతులు,నాయకులు అనేక సంవత్సరాలుగా సబ్ స్టేషన్ కొరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.స్థానిక ఎమ్మెల్యే మరియు నాయకుల చొరవతో ఎట్టకేలకు మంజూరు కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముమ్మరంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**కరకగూడెం, మార్చి 14 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని చిరుమాళ్ల గ్రామపంచాయతీలో పినపాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజు, శంకర్, మధు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐన్స్టీన్ జయంతి వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 (మనం న్యూస్) :** ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త ఐన్స్టీన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల యందు యాజమాన్యం విద్యార్థులకు ఐన్ స్టీన్ భౌతిక శాస్త్రం పై ఆయన కృషి అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించగా పదవ తరగతికి చెందిన విద్యార్థి సత్య తేజ రెడ్డి, నితీష్, 9వ తరగతి యండి ఇర్ఫాన్, భైరవ్, 8వ తరగతి విద్యార్థి కిషన్ లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అమ్మ మహేష్ విధ్యార్ధులనుద్దేశించి మాట్లాడుతూ ఐన్ స్టీన్ ను ఆధర్శంగా తీసుకొని విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞాన దృష్టిని కూడా పెంచుకోవాలని ఆయనలాగే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, మాతృదేశానికి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు.

